



EVENING EDITION

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

4PM
www.suryaa.com
శనివారం
08-02-2025
పేజీలు: 02


## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో

# బీజేపీ భారీ విజయం







ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ భారీ విజయాన్ని అందుకుంది. ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం బీజేపీ మ్యాజిక్ ఫిగర్(36) మార్క్‌ను దాటేసింది. దాదాపు 45 స్థానాల్లో బీజేపీ ముందంజలో కొనసాగుతోంది. మరికాసేపట్లో అధికారికంగా ఈసీ ఫలితాలను వెల్లడించే అవకాశం ఉంది. దాదాపు 27 ఏళ్ల తర్వాత అధికారం చేపట్టే దిశగా బీజేపీ అడుగులు వేస్తోంది. దీంతో, బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. ఢిల్లీలో అధికార ఆప్ ఆశలకు బీజేపీ బిగ్ షాక్ ఇచ్చింది. ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలను నిజం చేస్తూ ఢిల్లీలో బీజేపీ ఘన విజయం దిశగా దూసుకెళ్తోంది. దాదాపు 45 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ముందంజలో కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో రాత్రి ఏడు గంటలకు బీజేపీ కేంద్ర కార్యాలయానికి ప్రధాని మోదీ రానున్నారు. పార్టీ అగ్ర నేతలతో మోదీ సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి మోదీ ప్రసంగించే అవకాశం ఉంది.ఇదిలా ఉండగా.. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఢిల్లీ బీజేపీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీ ప్రజల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. పూర్తి ఫలితాల కోసం ఎదురుచూస్తున్నాం. విజయం కోసం పార్టీ కార్యకర్తలు ఎంతో శ్రమించారు. ఢిల్లీ సమస్యల ఆధారంగా మేం ఎన్నికల్లో




పోరాడాం. కానీ అరవింద్ కేజ్రీవాల్ సమస్యల నుంచి దృష్టిని మరల్చే ప్రయత్నం చేశారు. ప్రజలు అవినీతికి వ్యతిరేకంగా ఓటు వేశారు. అవినీతికి పాల్పడిన కారణంగానే ఎన్నికల్లో కేజ్రీవాల్, సిసోడియా, అతిశి ఓటమిని చూడబోతున్నారు అంటూ ఘాటు విమర్శలు చేశారు.ఇదే సమయంలో ఢిల్లీ ముఖ్యమంత్రి పదవిపై వీరేంద్ర సచ్‌దేవా కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ సీఎం పోస్టుపై అగ్రనాయకత్వం నిర్ణయమే ఫైనల్. అది మాకు పెద్ద సమస్య కాదు. ముఖ్యమంత్రి ఎవరు అనేది హైకమాండ్ నిర్ణయిస్తుంది అంటూ కామెంట్స్ చేశారు.



## కాంగ్రెస్ కథ కంచికే.. ఢిల్లీలో ఖాతా తెరవని హస్తం పార్టీ

దేశంలో కాంగ్రెస్ పార్టీ పని కంచికే అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఇటీవలే జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీ వరుస పరాజయాలు మూటగట్టుకున్న విషయం తెలిసిందే. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైంది. ఇప్పుడు ఢిల్లీలో కూడా కాంగ్రెస్ పార్టీకి అదే పరిస్థితి ఎదురైంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవలేదు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు గానూ బీజేపీ 41 స్థానాల్లో, ఆమ్ ఆద్మీ పార్టీ 29 స్థానాల్లో ముందంజలో కొనసాగుతోంది. తాజా ఫలితాలతో హస్తం పార్టీ నేతలు ఒక్కసారిగా షాక్ అవుతున్నారు. ఇక ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కొంతమేర పుంజుకున్న విషయం తెలిసిందే. 2014 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 44 స్థానాలు సాధించగా.. 2019 ఎన్నికల్లో 52 సీట్లు సాధించింది. 2024లో మాత్రం అనూహ్యంగా 99 స్థానాల్లో గెలుపొందింది. ఆ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పుంజుకుంటోందన్న నమ్మకం కలిగింది. రాజ్యాంగం, రిజర్వేషన్లు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి అంశాలపై లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడంలో కాంగ్రెస్ కొంత మేర విజయం సాధించినట్లు విశ్లేషకులు భావించారు. అయితే, లోక్‌సభ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించిన హస్తం పార్టీ.. రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం వరుసగా ఓటమి పాలవుతూ వస్తోంది. కనీసం ప్రత్యర్థి పార్టీకి పోటీ కూడా ఇవ్వలేకపోతోంది.




## జంగ్‌పురా నియోజకవర్గంలో అనూహ్య ఫలితం.. ఆప్ నేత మనీశ్ సిసోడియా ఓటమి

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాకు పరాజయం ఎదురైంది. జంగ్‌పురా అసెంబ్లీ స్థానం నుంచి పోటీపడిన ఆయన ఊహించని రీతిలో ఓటమిని ఎదుర్కొన్నారు. జైలుకు వెళ్లొచ్చాడన్న సానుభూతితో సిసోడియా గెలుపు ఖాయమని ఆప్ శ్రేణులు భావించాయి. కానీ అనూహ్యంగా ఆయన పరాజయం పాలయ్యారు. బీజేపీ అభ్యర్థి, తన సమీప ప్రత్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో మనీశ్ సిసోడియా ఓడిపోయారు. మొత్తం 600 పైచిలుకు ఓట్ల తేడాతో సిసోడియా ఓటమిని మూటగట్టుకున్నారు. అదేవిధంగా ఢిల్లీ మాజీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్, సీఎం అతిషి, సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ కూడా వెనుకంజలో ఉన్నారు.



## ఆప్‌కు బిగ్ షాక్.. కేజ్రీవాల్ సహా కీలక నేతల ఓటమి

దేశ రాజధాని ఢిల్లీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అధికార ఆప్ అగ్ర నేతలకు ఢిల్లీ ఓటర్లు షాకిచ్చారు. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల్లో ఓటమిని చవిచూశారు. ఆయనతో పాటు పార్టీ అగ్ర నేతలు మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్ ఓడిపోయారు. దీంతో, ఆప్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది.ఢిల్లీ ఎన్నికల్లో అధికార ఆప్ పార్టీకి ఓటర్లు కోలుకోలేని విధంగా దెబ్బకొట్టారు. ఆప్ అగ్ర నేతలకు వ్యతిరేకంగా ఓట్లు వేశారు. దీంతో, ఎన్నికల్లో కేజ్రీవాల్, సిసోడియా, సత్యేంద్రజైన్ ఓటమిని చవిచూశారు. వీరు ముగ్గురు ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. వీరు ముగ్గురు జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చారు. దీంతో, వీరిని ప్రజలు ఓడించారు. మరోవైపు.. కల్కాజీ నియోజకవర్గంలో మాత్రం సీఎం అతిశి విజయం సాధించారు.ఎన్నికల్లో న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానంలో కేజ్రీవాల్ ఓటమిపాలయ్యారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ విజయం సాధించారు. జంగ్‌పురలో బీజేపీ అభ్యర్థి తర్వీందర్‌సింగ్ చేతిలో మనీష్ సిసోడియా పరాజయం పాలయ్యారు. షాకుర్ బస్తీలో సత్యేందర్ జైన్ సైతం ఓటమిని చవిచూశారు.



నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4PM



## మరోసారి జగన్‌పై మండిపడ్డ షర్మిల

నాయకుడికి క్యారెక్టర్, క్రెడిబిలిటీ' ఉండాలి అని సుద్దులు చెప్పిన వైఎస్ జగన్‌కే విలువలు, విశ్వసనీయత లేవని ఆయన సోదరి, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ధ్వజమెత్తారు. సొంత తల్లి, చెల్లి, మేనకోడలు, మేనల్లుడికి వెన్నుపోటు పొడిచారని... నీచుడని మండిపడ్డారు. ఆస్తుల కోసం సొంత తల్లిపైనే కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయసాయి రెడ్డికి ఇష్టంలేకపోయినా, ఆయనపై ఒత్తిడి తెచ్చి... తనను తిట్టించారన్నారు. ''జగన్ క్యారెక్టర్ ఖాళీ సీసాలాంటిది. ఆయన క్యారెక్టర్ సున్నా'' అని తేల్చేశారు. శుక్రవారం బెంగళూరు నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న షర్మిల మీడియాతో మాట్లాడారు. ''జగన్‌కు విశ్వసనీయత, విలువలు ఏమాత్రం లేవు. నీతులు చెబుతారు కానీ పాటించరు. వైఎస్ రాజశేఖర రెడ్డి పేరు చెప్పకొని జగన్ అధికారంలోకి వచ్చారు. వైఎస్ ఆశయాలనే కాలరాశారు'' అని విమర్శించారు. చిన్నాన్న వైఎస్ వివేకానంద రెడ్డిని చంపించింది అవినాశ్ రెడ్డే అని సీబీఐ చెప్పిన తర్వాత కూడా... ఆయనను తన పక్కన కూర్చోబెట్టుకున్నారని ఆక్రోశించారు.



## మంత్రులకు ఎవరికైనా చిత్తశుద్ధి ఉంటే మాతో చర్చకు రావాలి

అధికారం కోసం చంద్రబాబు అడ్డగోలు హామీలిచ్చారని.. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం కుదేలైపోయిందని.. వైయస్ఆర్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పాదయాత్రలో వచ్చిన ప్రతీ సమస్యను వైయస్ జగన్ మేనిఫెస్టోలో చేర్చారని.. సమాజంలో అసమానతలను తొలగించేందుకు ఆయన కృషి చేశారన్నారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని కూటమి నేతలు విమర్శించారు. ఎన్నికల్లో రకరకాల హామీలిచ్చి, దానికి సూపర్ సిక్స్ అని పేరు పెట్టారు. ఇప్పుడు ఆ సూపర్ సిక్స్ ఏమైపోయిందని చంద్రబాబును మల్లాది విష్ణు సూటిగా ప్రశ్నించారు. ఏడు నెలల కాలంలో లక్షా 46 వేల కోట్ల రూపాయల అప్పుచేసి రికార్డు సృష్టించి వ్యక్తి.. మమ్మల్ని విమర్శించి.. మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పుడు ప్రతీ మంగళవారాన్ని అప్పులవారంగా మార్చేశారు.. దీనికి చంద్రబాబు, పవన్ సమాధానం చెప్పాలని మల్లాది విష్ణు నిలదీశారు.''వైఎస్ జగన్ పాలన ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచింది. టీడీపీ మంత్రులకు ఎవరికైనా చిత్తశుద్ధి ఉంటే మాతో చర్చకు రావాలని సవాల్ చేస్తున్నాం. కరెంట్ ఛార్జీలు పెంచారు.. యూజర్ ఛార్జీలు పెంచారు.. పన్నుల భారం మోపారు. ప్రజల నుంచి డబ్బులు పిండి సంపద సృష్టి అని చెప్పకుంటున్నారు. ఒక్క మంత్రి కూడా సరిగా పనిచేయడం లేదని నిన్నటి ర్యాంకులను చూస్తేనే అర్థమవుతోంది'' అని మల్లాది విష్ణు దుయ్యబట్టారు.''లక్షా 46 వేల కోట్లు అప్పుచేసి ఆర్థిక విధ్వంసం సృష్టించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకు తప్పడు కేసులు పెడుతున్నారు. సోషల్ మీడియాలో పోస్టులపై అక్రమ కేసులతో వేధిస్తున్నారు'' అని విష్ణు ధ్వజమెత్తారు.



## రిసోర్స్ పర్సన్స్‌కు గౌరవ వేతనం పెంచాలి

సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, సెర్ప్, మెప్మా పథకాలలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్ కు గౌరవ వేతనం పెంచాలని వైయస్ఆర్‌సీపీ ఎంపీ గురుమూర్తి డిమాండు చేశారు. తీవ్ర అసమానతలకు గురవుతున్న ఈ వర్గాల సమస్యలపై ఇవాళ పార్లమెంటు జీరో అవర్ లో ఎంపీ ప్రస్తావించారు. చిరుఉద్యోగులు తమ జీవితాలను సమాజ సేవ కోసం అంకితం చేస్తూనే కనీస వేతనం కూడా అందుకోలేని దుస్థితిలో ఉన్నారని ఆయన తెలిపారు. వీరి సేవలు వెలకట్టలేనివి అయినప్పటికీ, వారికి చెల్లిస్తున్న జీతాలు కనీస జీవనోపాధికి కూడా సరిపోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతన చట్టం ప్రకారం సరైన జీతాలు అందాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. వీరి సేవలకి తగిన గౌరవం దక్కాలని ఆయన కోరారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, ఇతర సేవకులు చాలా తక్కువ వేతనాలతో పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది బంధీకృత కూలీల స్థాయికి పడిపోయిందని ఎంపీ గురుమూర్తి ఆక్షేపించారు. సమాజానికి అత్యంత కీలకమైన ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే వీరు తగిన వేతనాలను పొందలేకపోతున్నారని తెలిపారు.




### కాంగ్రెస్, బీజేపీ నుంచి 16 మంది ఎంపీలున్నా..కేంద్ర బడ్జెట్లో

# తెలంగాణకు దక్కింది గుండు సున్నా

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వం అని కేంద్ర ప్రభుత్వం చెప్పినా.. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు నోరు మెదపడం లేదు. కేంద్ర బడ్జెట్లో ఒక్క రూపాయి తెలంగాణకు రాకున్నా వాళ్ళు నోరు తెరిచి మాట్లాడడం లేదు. బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్లో ఉంటే తెలంగాణ తరఫున గొంతెత్తి, గర్జించి, నిలదీసి కొట్లాడితే ఫలితం వేరే లాగా ఉండేది. తెలంగాణ గళం, తెలంగాణ బలం, తెలంగాణ దళం.. గులాబీ జెండా, గులాబీ కండువా మాత్రమే. తెలంగాణ భవన్ లో జరిగిన సిర్పూర్ కాగజ్ నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరియు నియోజకవర్గ నాయకులు, పార్టీ శ్రేణులు.

ఈ సందర్భంగా కేటీఆర్ కామెంట్స్

- కాంగ్రెస్ ప్రభుత్వం పైన ప్రజలు కోపంగా ఉన్నారు.
- కాంగ్రెస్ పార్టీ నేతలు నాయకులు ప్రజల్లోకి వెళ్తే ప్రజలు కొడతారు.
- ముఖ్యమంత్రి కూడా పోలీస్ సెక్యూరిటీ లేకుండా బయట తిరిగే అవకాశం లేదు.
- ప్రజలు తిడుతున్న తిట్లకి రేవంత్ రెడ్డి కాకుండా వేరే వాళ్ళు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారు.
- తెలుగు భాషలో ఉన్న అన్ని తిట్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిడుతున్నరు.
- ఇంత దుర్మార్గమైన పాలన చేయాల్సిన అవసరం కాంగ్రెస్ కు ఏమున్నదో ఆలోచించుకోవాలి.
- రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటల మనుషులె కానీ చేతల ప్రభుత్వం కాదు అని అర్థమైంది.
- తెలంగాణ నలుమూలలో కాంగ్రెస్ పార్టీకి తీవ్రంగా వ్యతిరేకత నెలకొని ఉంది.
- 140 ఎకరాల భూముల కోసం కొడంగల్ లోని ఒక ఊరికి 450 మంది పోలీసులను సీఎం పంపించడం జరిగింది.
- తెలంగాణలో పేదవాళ్ళు బతక వద్దా? వాళ్ళ ఇల్లులను దుకాణాలను రేవంత్ రెడ్డి కూలగొడుతున్నాడు.
- మీకు 10 సంవత్సరాల పాటు తెలంగాణలో పేదవాళ్ల గురించి ఆలోచించి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కేసీఆర్ చేసిండు.
- 400 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చిన పార్టీ కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కారం
- అధికారం లేకుండా అర్ధ రూపాయి డబ్బులు ఇవ్వకుండా 400 కిలోమీటర్లు కేసీఆర్ గారి మీద ప్రేమతో హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్క సోదర సోదరీమణునికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలుగుతాం.
- కానీ మీ అందరికీ అప్పుడప్పుడు సూర్యుడు కూడా మబ్బుల చాటుకు వెళ్తాడు_ _ _కేసీఆర్ కూడా తప్పకుండా తిరిగి ప్రజల ఆశీర్వాదంతో మళ్ళీ అధికారంలోకి వస్తారు.
- సిర్పూర్ కాగజ్ నగర్ తో నాకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నది. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేసిన. 2009లో శాసనసభ ఎన్నికల్లో పార్టీ గెలిచింది. రాష్ట్రంలో పది సీట్లు మాత్రమే గెలిచినా సిర్పూర్ కాగజ్ నగర్ లో కూడా గులాబీ జెండా ఎగిరింది.
- కాగజ్ నగర్ లో ఉన్న ప్రత్యేకమైన ప్రేమతో అక్కడ ఉన్న ఏకైక పరిశ్రమ కాగజ్నగర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేసిన.
- పేపర్ మిల్లును ఓపెన్ చేసేందుకు ముంబాయి, కలకత్తా వంటి అనేక ప్రాంతాల్లో పర్యటించి అనేక కంపెనీలను కలిసి జేకేతో మాట్లాడి పేపర్ మిల్లును తిరిగి ఓపెన్ చేయించడం జరిగింది.
- అధికారం కోసం పార్టీలు మారే అవకాశవాదుల గురించి మాట్లాడాల్సిన అవసరం, ఆలోచించాల్సిన అవసరం మనకు లేదు.
- ప్రతిపక్షంలో ఉన్న మన పార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు.
- తెలంగాణ సమాజం గురించి_ _ _ తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ గారి ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయి.
- అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన అనేక అవకాశాలను, పదవులను వదులుకొని బహుజన అభివృద్ధి కోసం మన పార్టీలో చేరడం జరిగింది.
- కేసీఆర్ గారితోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు నమ్మారు.
- 8 మంది చొప్పన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి గెలిచినా తెలంగాణకు తెచ్చింది_ _ _ దక్కింది శూన్యం.
- పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్రం చెప్పినా.. ఒక్క కాంగ్రెస్, బీజేపీ ఎంపీ నోరు మెదపలేదు.
- కానీ లోక్ సభలో గులాబీ దండు ఉండుంటే కేంద్రంపై కొట్లాడుతుండే.
- సిర్పూర్ కాగజ్ నగర్ ను మహారాష్ట్రలో కలపమని అక్కడి బీజేపీ ఎమ్మెల్యే సోయిలేకుండా మాట్లాడుతున్నాడు.
- కాగజ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనసులో ఉన్న మాట నాకు అర్థమైంది. ఇదే విషయాన్ని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి దృష్టికి తీసుకెళ్తాను.
- క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకొని వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలి.
- బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలి.
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్ నగర్ కార్యకర్తలు పనిచేసి అద్భుతమైన ఫలితాలను సాధించాలి.
- కాగజ్ నగర్ లో కమిట్మెంట్ ఉన్న నాయకులు చాలామంది ఉన్నారు.
- కాగజ్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల్లో గులాబీ జెండా ఎగరాలి.

## ఢిల్లీ ఫలితాల ట్రెండ్ పై కేటీఆర్ సెటైర్



ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. 27 ఏళ్ల తరువాత బీజేపీ తిరిగి ఢిల్లీ పీఠం దక్కించుకుంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమయ్యాయి. వరుసగా మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల విజయంతో బీజేపీలో జమిలి చర్చ వేళ జోష్ పెరిగింది. కాగా, కాంగ్రెస్ సారధ్యం వహిస్తున్న ఇండియా కూటమిలో నిస్తేజం కనిపిస్తోంది. ఆప్ - కాంగ్రెస్ వేర్వేరు గా పోటీ చేయటం ఫలితం ఢిల్లీలో స్పష్టమైంది. ఇదే సమయంలో రాహుల్ కు కంగ్రాట్స్ చెబుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది.ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారం ఖాయమైంది. ప్రస్తుతం బీజేపీ 46, ఆప్ 24 స్థానాల్లో ఆధిక్యతలో కొనసాగుతున్నాయి. మేజిక్ ఫిగర్ 36 స్థానాలు దాటిన బీజేపీ మెజార్టీ పైన కన్నేసింది. ఈ విజయం పై బీజేపీ తొలి నుంచి ధీమాగా ఉంది. వరుసగా హర్యానా, మహారాష్ట్ర లో విజయం సాధించిన బీజేపీ.. ఇప్పుడు ఢిల్లీలోనూ సత్తా చాటింది. అదే సమయంలో కాంగ్రెస్ వరుస వైఫల్యాలతో సతమతం అవుతోంది. తెలంగాణలో స్థానిక సంస్థలకు ఎన్నికలకు సిద్ధం అవుతున్న వేళ ఢిల్లీలో కాంగ్రెస్ కనీసం ఒక్క సీటు కూడా గెల్చుకోకపోవటం మానిసికంగా ఆ పార్టీ నేతల పైన ప్రభావం చూపుతోంది.



## అర్చన సింగ్ రాజ్‌పుత్ హాట్ షో

ఆమె 27 జూన్ 1996లో అస్సాంలోని దిగ్‌బోయ్‌లో జన్మించింది. ఆమె బహు హమారీ రజనీకాంత్ వంటి టీవీ షోలను ప్రధాన పాత్రగా మరియు అనేక వాణిజ్య ప్రకటనలలో కూడా చేసింది. . ఆమె చాలా బ్రాండ్లకు మోడలింగ్ చేసింది. ఆమె మరో ప్రస్థానం, నేకెడ్: ది లస్ట్ వంటి చాలా సినిమాలు చేసింది.